# అభివృద్ధిని గెలిపించాలి

## వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



సిద్దులూర్ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

వికారాబాద్, నవంబర్14 : జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ వికారాబాద్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం ప్రజా ఆశీర్వాద సభలో భాగంగా వికారాబాద్ మండలం సిద్దులూర్, మదన్‌పల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్ రైతు బంధు రాబోయే రోజుల్లో ఎకరానికి రూ.16వేలు పెంపు వాటిని ప్రస్తావించారు. . కర్ణాటక రాష్ట్రం వారు ఇక్కడ అభివృద్ధి చేస్తామంటే ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేర న్నారు. స్థానికుడైన తనను గుర్తించి మరో సారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. డిగ్రీ కళాశాల, మెడికల్ కళాశాల, బ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కమాల్‌రెడ్డి, రైతు బంధు జిల్లా అధ్యక్షులు రాంరెడ్డి, ఎంపీపీ చంద్రకళ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తిరుపతిరెడ్డి, బుచ్చిరెడ్డి, రాములునాయక్, మండల వైస్ ఎంపీపీ కొండి రాములు, ఎంపీటీసీ గౌసొద్దీన్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు వెంకటయ్య, నాయిబ్రాహ్మణుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్, నాయకులు సాయికృష్ణ, అనీల్, గఫార్ పాల్గొన్నారు.



మదన్‌పల్లిలో ర్యాలీగా వస్తున్న గ్రామస్తులు



సిద్దులూరులో పోతురాజుల విన్యాసాలు..



మదన్‌పల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకటి రోజులే..

## తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



ఎన్కెపల్లిలో మాట్లాడుతున్న తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

యాలాల, నవంబర్ 14: ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధే ధ్యేయంగా బీఆర్‌ఎస్ తెలంగాణను దేశంలోనే అగ్ర స్థానంలో నిలిపిందని తాండూరు ఎమ్మెల్యే పంజుగుల రోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటేస్తే కర్ణాటక తరహాలో చీకటిలో బతక వలసి వస్తుందన్నారు. ఐదు గంటలు కూడా కరెంటు ఇవ్వలేని దుస్థితిలో పక్క రాష్ట్రం ఉందన్నారు. 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్తును మన సీఎం కేసీఆర్ అందిస్తుంటే రేవంత్‌రెడ్డి మూడు గంటలు చాలని తెలంగాణ రైతాంగాన్ని అవమాన పరిచారన్నారు. రైతును అవమాన పరిచిన కాంగ్రెస్ కావాలో రైతును రాజును చేయడంతో పాటు బంగారు తెలంగాణ రూప శిల్పి సీఎం కేసీఆర్ కావాలో తేల్చు కోవలసిన సమయం ఆసన్నమైందన్నారు. లోకల్ అభ్యర్థినైన తనకు స్థానిక బాధలు తెలుసునన్నారు. నాన్ లోకల్‌కు మన బాధ ఎలా తెలుస్తుందన్నారు. తాండూరు నియోజ కవర్గ అభివృద్ధికి రూ.1672.49 కోట్లను వెచ్చించామన్నారు. ప్రతి గ్రామ పం చాయతీ అభివృద్ధికి రూ.50 లక్షలను ఇచ్చామన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.16 వేల రైతుబంధు, కేసీఆర్ ఆరోగ్య రక్ష ద్వారా రూ.15 లక్షలు, పేద మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా రూ.3000, ఆసరా పింఛన్ల ద్వారా రూ. 5016 లు, వంట గ్యాసు రూ.400లకు అందించను న్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశ్వర గుప్తా, పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ రమేశ్, కో ఆప్షన్ సభ్యులు అక్బర్ బాబా, తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

### మరోసారి గెలిపించండి

తాండూరు, నవంబర్ 14: అరవయ్యేండ్ల కాంగ్రెస్ పాలనలో తాండూరు నియోజకవర్గానికి చేసిందేమీ లేదని...తొమ్మిదిన్నరేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో రూ.1672.49 కోట్లతో ప్రజలందరూ మెచ్చే అభివృద్ధి, రూ.1648.12 కోట్లతో ప్రజలకు సంక్షేమ పథకాలను రోహిత్‌రెడ్డి కల్పించారని తాండూరు బీఆర్‌ఎస్ అభ్యర్థి పంజుగుల రోహిత్‌రెడ్డి భార్య ఆర్తి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణం 26వ వార్డుతో పలు వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వీణతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు బీఆర్‌ఎస్ ప్రచారం విస్తృతంగా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరులో వెన్నుపోటు దారులు బీఆర్‌ఎస్ గెలువకుండా ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు కనిపిస్తుందన్నారు.



తాండూరు: రోహిత్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేస్తున్న ఆర్తిరెడ్డి

## హోరాహోరీ ప్రచారం..



బషీరాబాద్, నవంబర్ 14: కారు గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని ఎమ్మెల్యే మాతృమూర్తి, వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదినిరెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో రోహిత్‌రెడ్డి తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, మహిళా అధ్యక్షురాలు శంకుతల, మాజీ సర్పంచ్ జయమ్మ, నాయకులు అనంతయ్య, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



ధారూరు, నవంబర్ 14: మండల పరిధిలోని కుక్కింద గ్రామంలో వికారాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సతీమణి సబిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధారూరు జడ్పీటీసీ కోస్నం సుజాత వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపార్వతీ రాజూనాయక్, నాయకులు రవికుమార్, మహబూబ్ అలీ, గ్రామ కమిటీ అధ్యక్షుడు, కార్యదర్శులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పెద్దేముల్, నవంబర్ 14 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా రోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని కొండాపూర్ సర్పంచ్ చంద్రయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారం అడ్డుకున్న వారిపై కేసు నమోదు చేయాలి

వికారాబాద్, నవంబర్14: ఎన్నికల నియమావళి ప్రకారం ప్రచారాన్ని ఏ పార్టీ వాళ్లు అడ్డుకున్నా పోలీసు వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని బీఆర్‌ఎస్ నాయకుడు పెద్ది అంజయ్య తెలిపారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ సిద్దులూరు గ్రామంలో ప్రచారం నిర్వహించగా కొందరు ఆ ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దానిని వ్యతిరేకిస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నర్సింహులు, మనోహర్ రెడ్డి, రత్నం ఉన్నారు.

## తల్లిని చంపిన తనయుడికి జీవిత ఖైదు

వికారాబాద్, నవంబర్ 14: పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో తల్లిన చంపిన తనయుడికి జీవిత ఖైదును విధించినట్లు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖుదావన్‌పూర్ గ్రామంలో 25.09.2021 రోజున తాగడానికి డబ్బులు ఇవ్వలేదని ఎర్రోళ్ల బీమమ్మను ఆమె కుమారుడు ఎర్రోళ్ల బల్వంత్ మెడకు కరెంట్ వైర్ చుట్టి చంపాడన్నారు. ఈ విషయంపై ఎర్రోళ్ల బీమమ్మ అక్క ఎర్రోళ్ల రాములమ్మ ఫిర్యాదు చేయగా రాగ అప్పటి పరిగి ఎస్సై క్రాంతి కుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం మొదటి ఇన్వెస్టిగేషన్ (ఇంతకు ముందు పరిగి ఎస్ఐ) అధికారి లక్ష్మిరెడ్డి, రెండవ ఇన్వెస్టిగేషన్ (ప్రస్తుత పరిగి సీఐ) అధికారి వెంకట రామయ్య ఈ కేసు దర్యాప్తు పూర్తి చేశారు. దర్యాప్తు పత్రాలను కోర్టు ముందు సమర్పించగా, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్ జడ్జి సుదర్శన్ వాదోపవాదాలు విన్న తర్వాత మంగళవారం నిందితుడికి జీవిత ఖైదు, రూ.2 వేల జరిమానా విధించినట్లు ఎస్పీ స్పష్టం చేశారు.